ప్రభాత
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
JAYABHERIDAILY.COM
02-08-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 334 | పేజీలు : 8 | వెల : 4
JB జయభేరి



## నేడు వేసిన పునాది రాయి..
## రేపటి ఉపాధికి మైలురాయి

ఉద్యమ స్ఫూర్తితో ఉపాధి..

హెల్త్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హాస్పిటాలిటీ టూరిజం అభివృద్ధి..

'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి సీఎం శంకుస్థాపన..

స్కిల్స్ వర్సిటీలో అడ్మిషన్ పొందితే ఉద్యోగం గ్యారంటీ : సీఎం రేవంత్

2 లో

# న్యాయం గెలిచింది



...మిగతాది 2 లో

**సుప్రీంది గొప్ప తీర్పు.. : సీఎం రేవంత్**

అఫిడవిట్ ఇచ్చిన సీఎంకు కృతజ్ఞతలు

సీఎంకు స్వీట్లు తినిపించిన నేతలు

ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్తింపు

శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఇదివరకే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్తింపజేస్తాం

ఇందుకు కోసం అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తెస్తాం


సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించినందున తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి షెడ్యూల్డు కులాల (ఎస్సీ) ఏబీసీడీ వర్గీకరణను అమలు చేసే బాధ్యత తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ఇదివరకే జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్గీకరణను వర్తింపజేయడానికి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి.. మాదిగ, ఉప కులాల సోదరులకు న్యాయం చేసే బాధ్యతన తీసుకుంటాం అని చెప్పారు. వర్గీకరణ అత్యంత ప్రధానమైన అంశం అని.. దీనికి సభ ఏకాభిప్రాయానికి రావాలని, మాదిగ, మాదిగ ఉప కులాలకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు విపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుంటాం అని చెప్పారు. షెడ్యూల్డు కులాలను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించడానికి గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించింది. ఆ మేరకు సుప్రీం ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం శాసనసభలో సీఎం ఓ ప్రకటన చేశారు.

# శ్రీశైలంలో తెరుచుకున్న 10 గేట్లు

- నాగార్జునసాగర్ దిశగా 2.79 లక్షల క్యూసెక్కులు..
- నేడు ఖరీఫ్ కోసం ఎడమ కాల్వకు నీరు విడుదల

**జయభేరి, శ్రీశైలం :**

కృష్ణమ్మ జలసిరులకు ప్రాజెక్టులు కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టును నిండు కుండలా చేసిన గంగమ్మ తల్లి నాగార్జునసాగర్ వైపు బిరబిరా పరుగులిడుతోంది. కృష్ణవేణి ప్రవాహ ధాటికి శ్రీశైలం గేట్లు మరిన్ని తెరుచుకున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో మూడు గేట్ల ద్వారా నీటిని విడుదల చేయగా.. మంగళవారం పది గేట్ల ద్వారా 2.79 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.
ఎగువ నుంచి ప్రాజెక్టులోకి 4.13 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో 144.22 టీఎంసీల నీరు ఉంది. కృష్ణమ్మ ప్రవాహం ధాటికి సాగర్‌లో నీటి మట్టం ఒక్క రోజులోనే ఆరు అడుగులు పెరిగింది. ఈ ప్రవాహ ఉధృతి మరో 10 రోజులు ఇలాగే కొనసాగితే నాగార్జునసాగర్ నిండుకుండలా మారనుంది. కృష్ణా పరిధిలో ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల నుంచీ ప్రవాహం ఉధృతంగానే కొనసాగుతోంది. ఎగువన మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటం, కాళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం భారీగా ఉంది.
అక్కడ 11.44 మీటర్ల ఎత్తులో గోదావరి ప్రవహిస్తోంది. మేడిగడ్డ, సమ్మక్క, సీతమ్మ బ్యారేజీల్లోకి వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు



వదలుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి మళ్లీ పెరిగింది. మంగళవారం సాయంత్రానికి 43.6 అడుగులకు చేరింది. మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ కొత్తగూడ, గంగారం, మండలాల్లో భారీ వర్షం కురిసింది. గంగారంలో 12 సెం.మీ, కొత్తగూడలో 10.2 సెం.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉమ్మడి ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలో అక్కడక్కడా వర్షం పడింది.
కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చిచేరుతుండటంతో ఖరీఫ్ సాగుకు నీటిని విడుదల

...మిగతాది 2 లో



# రాత్రిపూట భారీ వర్షం.. 12 మంది మృతి

**జయభేరి, ఉత్తరాఖండ్ ఆగష్టు 1:**

బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి 2025 మీటర్ల మేర నడవ కొట్టుకుపోవడంతో కేదార్‌నాథ్‌కు వెళ్లే దారిలో మొత్తం 450 మంది యాత్రికులు భీంబాలి దాటి గౌరీ కుండ్‌కేదార్‌నాథ్ ట్రెక్ మార్గంలో చిక్కుకుపోయారు. ఉత్తరాఖండ్‌లోని వివిధ ప్రాంతాల్లో రాత్రిపూట కురిసిన భారీ వర్షాల కారణంగా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురితో సహా 12 మంది మరణించారు , ఆరుగురు గాయపడ్డారు, ఇందుకు ఇళ్లు కూలిపోవడం, వరదలు, అనేక నదుల నీటి మట్టాలు పెరగడం వంటి అనేక సంఘటనలు ప్రేరేపించాయని అధికారులు గురువారం వెల్లడించారు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వరకు ఎలాంటి వర్షాలు పడలేదు. హరిద్వార్ జిల్లాలో ఆరుగురు, టెహ్రీలో ముగ్గురు, డెహ్రాడూన్ లో ఇద్దరు, చమోలీలో ఒకరు మరణించారు. హల్ద్వానీ , చమోలీలో ఒక్కొక్కరు ఇంకా కనిపించకుండా పోయారని ఇక్కడి డిజాస్టర్ కంట్రోల్ రూమ్ తెలిపింది. ఇదిలావుండగా డెహ్రాడూన్‌లోని రాయ్‌పూర్ ప్రాంతంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ సమీపంలో పొంగిపొర్లుతున్న సీజనల్ కెనాల్‌లో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని డెహ్రాడూన్ ఎస్ఎస్పి అజయ్ సింగ్ తెలిపారు.

# 12 వేల కోట్లకు చేరిన అప్పులు




**జయభేరి, విజయవాడ, ఆగస్టు 1:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మళ్లీ రూ.3 వేల రూపాయలు అప్పుడు కోట్ల అప్పు చేసింది. రిజర్వు బ్యాంకులో నిర్వహించిన సెక్యూరిటీ వేలంలో బాండ్లను ప్రభుత్వం విక్రయించి రూ. 3 వేల కోట్లను సమీకరించుకుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మంగళవారం అప్పులు చేస్తూ వస్తోంది. తాజాగా తెచ్చిన అప్పుతో అధికారంలోకి వచ్చిన రెండు నెలలు కూడా గడవక ముందే మొత్తం అప్పుడు రూ. 12 వేల కోట్లకు చేరినట్లయింది. మొట్టమొదటి సారి జూన్ 25న రూ. 2 వేల కోట్లు, జూలై 2న రూ. 5 వేల కోట్లు, జూలై 16న మరో రూ. 2 వేల కోట్లు చంద్రబాబు ప్రభుత్వం అప్పుల రూపంలో తెచ్చింది. గతంలో 201924 మధ్య ప్రతిపక్ష నేతగా చంద్రబాబు ఉన్నప్పుడు జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చేశాడని విమర్శించేవారు.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 12 వేల కోట్లకు చేరిన అప్పులు

అందుకు అనుగుణంగానే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గడిచిన ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అప్పుల భారాన్ని రూ. 9.74 లక్షల కోట్లకు పెంచుకుంటూ పోయారని ఎద్దేవా చేశారు. వాటిని సరిచేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలు కూడా ఆలోచన చేయాల్సి ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించేందుకే శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నట్లు చంద్రబాబు వివరించారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి చేస్తున్న అప్పులపై వైసీపీ కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కేవలం రెండు నెలలు కూడా గడవకముందే రూ. 12 వేల కోట్లు అప్పులు చేయడంపై విస్మయం వ్యక్తం చేస్తోంది. మేం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చారని ఆరోపణలు చేసి, ఇప్పుడు తమరు చేస్తున్నదేమిటని ప్రశ్నిస్తున్నారు. మాకన్నా రెండింతలు ఖర్చయ్యే సంక్షేమ పథకాలు అమలు చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు, సంపద సృష్టిస్తానని చెప్పుకొచ్చాడు. ఇదే సంపద సృష్టించడం అంటే అని విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ల పంపిణీ తప్ప మరే ఇతర సంక్షేమ పథకం కూడా అమలుకు నోచుకోలేదు. వారు గొప్పగా ప్రచారం చేసుకున్న సూపర్ 6 లోని తల్లికి వందనం, మహిళలకు నెలకు రూ. 1500, ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, రైతులకు ఏడాదికి రూ. 20 వేలు, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు వంటి ఏ పథకం కూడా అమలుకు నోచుకోలేదు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టడం పైనా వైసీపీ అనుమానాలు వ్యక్తం చేసింది. వారు చేస్తున్న రుణాలను కనపడకుండా చేయడానికి జరుగుతున్న ప్రయత్నమేనని విమర్శిస్తోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఏడాది పాటు పథకాల అమలుపై కింది స్థాయి వరకు కూలంకషంగా చర్చించి, అందరికీ న్యాయం చేసే విధంగా పథకాలను ఏడాది తర్వాత అమలు చేస్తామని చెప్పారు. లోకేశ్ ప్రకటనతో లబ్దిదారులు అయోమయంలో పడిపోయారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15వేల చొప్పున ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది. ఇప్పుడు వారంతా లోకేశ్ ప్రకటనతో ఉసూరుమంటున్నారు. 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న హామీపై మరో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ప్రస్తుతానికి అమలు చేయడం లేదని అసెంబ్లీలో చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకానుందని సోషల్ మీడియాలో టీడీపీ, జనసేన శ్రేణులు ప్రచారం చేసుకున్నా, ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పష్టమైన హామీ మాత్రం రాలేదు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ మాట్లాడుతూ బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చెబుతున్నారు. నా ఆఫీసర్ ఫర్నీచర్ కూడా సొంత డబ్బులతోనే తెచ్చుకుంటానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక సమస్యల నేపథ్యంలో పథకాలు అమలు జరగడంపైనే రకరకాల అనుమానాలు తలెత్తుతున్నాయి. మరోవైపు అమరావతి నిర్మాణం గురించి కూడా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద స్థోమత లేదని సెలవిచ్చారు. మరోవైపు కేంద్రం అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు వివిధ బ్యాంకుల ద్వారా సమీకరించి అప్పుగా ఇస్తామని బడ్జెట్ సందర్భంగా ప్రకటించింది. దానిపైనే ఇప్పుడు ఏపీ ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నట్టు కనిపిస్తుంది.

## తెరుచుకున్న 10 గేట్లు

చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నేడు, సాగర్ ఎడమ కాల్వ నుంచి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిని విడుదల చేయనున్నారు. శాసనసభ సమావేశాలు ముగియగానే మంత్రి ఉత్తమ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నీటి విడుదల కార్యక్రమానికి హాజరుకానున్నారు. కడెం ప్రాజెక్టు గేట్లకు మరమ్మతులు చేసి నెల రోజులు కూడా గడవకముందే మూడు గేట్ల నుంచి నీరు లీకవుతోంది. రూ.9 కోట్లతో గేట్ల మరమ్మతులతో పాటు సీసీ, ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగంలో పనులు పూర్తిచేశారు. ఇటీవల ప్రాజెక్టులోకి భారీగా వరద వచ్చినప్పుడు 4 గేట్లను ఎత్తి నీటిని వదిలిన అధికారులు. రెండు రోజులుగా ఇన్‌ఫ్లో తగ్గడంతో గేట్లను మూసివేశారు. కానీ, 13, 14, 15వ నంబర్ గేట్ల ద్వారా నీరు లీకవుతోంది. కాగా, గేట్లకు ఎలాంటి ఇబ్బందీ లేదని ప్రాజెక్టు ఈఈ రాథోడ్ విఠల్ చెప్పారు. గేట్లు దింపే సమయంలో ఏదైనా చెత్త అడ్డుగా వస్తే నీళ్లు లీకవుతాయని తెలిపారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

**జయభేరి, రంగారెడ్డి:**

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిదిలో వ్యభిచార గృహం పై ఎస్వోటీ పోలీసులు దాడులు జరిపారు. ఓల్డ్ ఎంఐజీ ఇంటి నెంబర్ 1546 లో రాజు అనే వ్యక్తి గుట్టు చప్పుడు కాకుండా వ్యబిచారం నిర్వహిస్తున్నాడు. నలుగురు యువతులు, ఇద్దరు విటుల అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార నిర్వాహకుడు రాజు పరారీలో వున్నాడు. వ్యభిచార గృహంలో పనిచేస్తున్న లక్ష్మిని చందానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త ఇండస్ట్రియల్ పాలసీ

**జయభేరి, విజయవాడ, ఆగస్టు 1:**

పరిశ్రమల శాఖలపై సమీక్షలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 100 రోజుల్లో నూతన ఇండస్ట్రియల్ పాలసీకి శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్వ వైభవం రాబోతుందని చెప్పారు పరిశ్రమల శాఖమంత్రి భరత్.దేశంలోనే ఉత్తమ పారిశ్రామక విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో తీసుకొస్తున్నట్లు చెప్పారు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ. భరత్. పరిశ్రమల శాఖపై అమరావతిలో సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. సమావేశానికి మంత్రి టీజీ భరత్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు కొత్త పాలసీల రూపకల్పనకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డ్రగ్ పార్క్, కడప జిల్ల కొప్పర్తిలో క్లస్టర్లు ఉండగా...మరో 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు మంత్రి టీజీ భరత్. పారిశ్రామిక ప్రోత్సహకాలపై సానుకూల ఉన్నామని.. మల్లవల్లి కారిడార్‌లో భూముల ధరల తగ్గింపుపై సీఎం సమీక్షించినట్లు మంత్రి భరత్ చెప్పారు. వైసీపీ హయాంలో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు మంత్రి భరత్. 201419 వరకు చంద్రబాబు హయాంలో ఏపీలో పారిశ్రామిక విధానానికి ఆకర్షితులైన అనేక మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రీయల్ పాలసీ, ఎంఎస్ఎంఈ , క్లస్టర్ పాలసీని 45 రోజుల్లో తీసుకువస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారని వెల్లడించారు మంత్రి.

## 18 యూ ట్యూబ్ చానెల్స్ పై బ్యాన్

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 1:**

అసత్య వార్తలను ప్రచారం చేస్తోన్న కొన్ని యూట్యూబ్ ఛానళ్లను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఇటీవల రద్దు చేసింది. హీరోహీరోయిన్లను విమర్శిస్తూ చేసిన వీడియోలను, కామెంట్లను 48 గంటల్లోగా తొలగించాలంటూ డిజిటల్ కంటెంట్ క్రియేటర్స్‌కు మా అధ్యక్షుడు మంచు విష్ణు విజ్ఞప్తి చేశారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయంపై నటి మీనా స్పందించారు. మంచు విష్ణుకు థ్యాంక్స్ చెబుతూ ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. మా తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన పోస్ట్‌ను షేర్ చేసిన మీనా తప్పుడు కంటెంట్‌ను ప్రజల్లోకి తీసుకెళ్తున్న యూట్యూబ్ ఛానళ్లపై యాక్షన్ తీసుకున్న మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ కు, అధ్యక్షుడు మంచు విష్ణుకు ధన్యవాదాలు. ఇండస్ట్రీ సమగ్రతను కాపాడటంలో మీరు చూపుతోన్న అంకితభావం నిజంగా అభినందనీయం. నటీనటులు ఈ విషయంలో ఎన్నో ఇంబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెగెటివ్ కామెంట్స్‌ను ఎదిరించడంలో, మన సంఘాన్ని కాపాడడంలో అందరం కలిసి ముందుకు వెళ్లాలి. ఈ విషయంలో మీరు నిరంతరం మద్దతు ఇస్తారని ఆశిస్తున్నాను. మంచు విష్ణు.. చాలా మంచి పనిచేశారు' అని పేర్కొన్నారు. గతంలో మీనా వ్యక్తిగత విషయాలపై కొన్ని యూట్యూబ్ ఛానళ్లు ఇష్టానుసారంగా వార్తలు రాయగా ఆమె స్వయంగా వాటిని ఖండించారు.

# నేడు వేసిన పునాది రాయి.. రేపటి ఉపాధికి మైలురాయి

**జయభేరి, రంగారెడ్డి జిల్లా:**




రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 57 ఎకరాల విస్తీర్ణంలో రూ.150 కోట్లతో నిర్మించతలపెట్టిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. తర్వాత నెట్ జీరో సిటీలో భాగంగా బేగరికంచె గ్రామ పరిధిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, మోడ్రన్ స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణాలకు కూడా శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

'హైదరాబాద్‌ను నవాబులు, సికింద్రాబాద్‌ను బ్రిటిషర్లు, సైబరాబాద్‌ను చంద్రబాబు, వైఎస్సార్‌లు నిర్మిస్తే.. నాలుగో నగరంగా బేగరికంచెను మేము అభివృద్ధి చేయబోతున్నాం. నాలుగేళ్లలోనే న్యూయార్క్‌ను మించిన నగరంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం. హెల్త్, స్పోర్ట్స్, ఎడ్యుకేషన్, హాస్పిటాలిటీ టూరిజంగా అభివృద్ధి చేస్తాం. ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు, జాతీయ, అంతర్జాతీయ కంపెనీలను ఇక్కడికి తీసుకొస్తాం. నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తాం. తెలంగాణ ఉద్యమమే నిరుద్యోగ సమస్యపై కొనసాగింది. అందులో యువత కీలక పాత్ర పోషించింది. ఏటా లక్ష మంది ఇంజనీరింగ్ పట్టభద్రులు బయటికి వస్తున్నా ఆశించిన స్థాయిలో ఉపాధి లభించడం లేదు.

తల్లిదండ్రులు కష్టపడి సంపాదించిన డబ్బులు ఖర్చు పెడుతూ అశోక్‌నగర్ చౌరస్తాలోని కోచింగ్ సెంటర్లలో చేరినా, సరైన నైపుణ్యం లేక ఉద్యోగాలు దొరకడం లేదు. పీజీ, పీహెచ్‌డీ పట్టాలు పొంది కూడా నిరుద్యోగులుగా మిగులుతున్న యువతకు ఈ స్కిల్స్ యూనివర్సిటీలో డిప్లొమా, డిగ్రీ సర్టిఫికెట్ కోర్సులు అందించడంతో పాటు ఆయా సంస్థల్లో ఉపాధి కల్పిస్తాం. ఇక్కడ అడ్మిషన్ పొందితే చాలు.. జాబ్ గ్యారంటీ. జాతీయ, అంతర్జాతీయ కంపెనీల అవసరాలకు తగ్గట్లుగా శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పిస్తాం..'అని సీఎం చెప్పారు.

'రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఒకప్పుడు వేలల్లో ఉన్న భూముల ధరలు ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ రాకతో ప్రస్తుతం కోట్లకు చేరాయి. మరో మూడు నెలల్లో ఆర్ఆర్ఆర్ పనులను ప్రారంభిస్తాం. నెట్ జీరో సిటీ నుంచి ఓఆర్ఆర్ వరకు 200 అడుగుల ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు సహా మెట్రో రైలు నిర్మాణానికి భూసేకరణ పనులు చేపడతాం. నాగోల్ నుంచి ఎల్‌బీనగర్, ఓవైసీ ఆస్పత్రి, చాంద్రాయణగుట్ట, ఎయిర్‌పోర్టు మీదుగా బేగరికంచె వరకు మెట్రో రైలును విస్తరింపజేస్తాం.

కడ్తాల్, ఆమనగల్లు అడవుల్లో నైట్ సఫారీ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాంతాన్ని ప్రపంచ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దుతాం. ఫార్మాసిటీ కోసం భూములు త్యాగం చేసిన రైతులు అధైర్యపడొద్దు, కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ పిల్లలను చదివించి వారికి మంచి భవిష్యత్తును ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వమే తీసుకుంటుంది. భవిష్యత్తులో ఈ ప్రాంతంలోనే అన్ని మౌలిక సదుపాయాలు సమకూరుతాయి. విమానం కొనాలన్నా, ఎక్కాలన్నా ఇక్కడి నుంచే అవకాశాలు ఉంటాయి. ఈ ప్రాంతానికి తాగునీరు సహా రోడ్లు, పార్కులు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దుతాం..'అని రేవంత్ చెప్పారు. 'పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, నీటి పారుదలకే ప్రాధాన్యత ఇచ్చారు. ఆయన చొరవతోనే అనేక యూనివర్సిటీలు, ప్రాజెక్టులు వచ్చాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్, భాక్రానంగల్ తదితర నీటి పారుదల ప్రాజెక్టులు నిర్మించడంతో రైతాంగానికి సాగు నీరు అందుతోంది..'అని అన్నారు.

'స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడమే కాకుండా శంకుస్థాపన కూడా చేసుకోవడం సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు మించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయబోతున్నాం. ఇది ప్రపంచానికే తలమానికం కాబోతోంది. భూములు కోల్పోయిన వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్న ఆలోచనతో 600 ఎకరాల్లో అద్భుతమైన కమ్యూనిటీ భవనాలను నిర్మిస్తున్నాం. ప్లాట్లు పొందిన ప్రతి రైతు ఇక్కడే ఇల్లు కట్టుకుని జీవించే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం. ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తాం..'అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

తమది మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో వందలకొద్దీ కాలుష్య కారక ఫార్మా కంపెనీలు ఒకే చోట వస్తున్నాయని తెలిసి అప్పట్లో ఎంపీగా ఆందోళన చెందానని అన్నారు. ఫార్మాను రైతులతో పాటు తాను కూడా వ్యతిరేకించానని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫార్మాసిటీని రద్దు చేసి దాని స్థానంలో ఫార్మా విలేజ్‌లు చేపట్టామని తెలిపారు.

కొత్త ఆలోచన, కొత్త గమ్యం, కొత్త నగరం ఇక్కడి నుంచే ప్రారంభమవుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. ఉద్యోగాలు కావాలని ఉద్యమాలు చేసిన యువత కల నెరవేరబోతోందన్నారు. ఇప్పటికే 40 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, రాష్ట్రంలో మిగిలిన మరో 30 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో స్కిల్స్ యూనివర్సిటీని తీసుకొచ్చామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది




**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 1 :**

సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించినందున తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అందరికంటే ముందు భాగాన నిలబడి షెడ్యూల్డు కులాల (ఎస్సీ) ఏబీసీడీ వర్గీకరణను అమలు చేసే బాధ్యత తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అవసరమైతే ఇదివరకే జారీ చేసిన ఉద్యోగ నోటిఫికేషన్లకూ వర్గీకరణను వర్తింపజేయడానికి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి.. మాదిగ, ఉప కులాల సోదరులకు న్యాయం చేసే బాధ్యతన తీసుకుంటాం అని చెప్పారు. వర్గీకరణ అత్యంత ప్రధానమైన అంశం అని.. దీనికి సభ ఏకాభిప్రాయానికి రావాలని, మాదిగ, మాదిగ ఉప కులాలకు సంపూర్ణంగా సహకరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున నేను విజ్ఞప్తి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు విపక్షాల నుంచి అభిప్రాయాలు తీసుకుంటాం అని చెప్పారు. షెడ్యూల్డు కులాలను ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరించడానికి గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతించింది. ఆ మేరకు సుప్రీం ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం శాసనసభలో సీఎం ఓ ప్రకటన చేశారు. ''ఎస్సీ రిజర్వేషన్లలో ఏబీసీడీ వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉప కులాలకు సంబంధించిన యువకులు కొన్ని దశాబ్దాల నుంచి పోరాటాలు చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నుంచి 27 ఏళ్లుగా జరుగుతున్న వర్గీకరణ పోరాటానికి ఇప్పుడు అనుకూల తీర్పు వచ్చింది. అప్పట్లో ఇదే శాసన సభలో మాదిగ, ఉపకులాల వర్గీకరణ కోసం వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తే నాతో పాటు ఆనాటి శాసన సభ్యుడు సంపత్‌కుమార్‌ను సభ నుంచి బహిష్కరించారు. ఏబీసీడీ వర్గీకరణపై ప్రధానమంత్రిని కలవడానికి గత ప్రభుత్వం ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళతామని చెప్పి, తీసుకెళ్లకుండా మాదిగ సోదరులను మోసం చేసింది. 2023 డిసెంబరు 3న మా ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకున్నాక మా ఉప ముఖ్యమంత్రి సూచన మేరకు.. మాజీ ఉప ముఖ్యమంత్రి, ప్రస్తుత మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో మా శాసనసభ్యులు, అడ్వొకేట్ జనరల్ బృందాన్ని ఢిల్లీకి పంపాం. సుప్రీం కోర్టు న్యాయ కోవిదులతో చర్చించాలని చెప్పాం.

సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించింది. ఆ మేరకు సుప్రీంకోర్టు మాదిగ, మాదిగ ఉప కులాల వర్గీకరణకు అనుకూలమైన తీర్పు ఇచ్చింది'' అని రేవంత్‌రెడ్డి వివరించారు. సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి తాను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు చాలా గొప్పదని, ఇంత ప్రధానమైన అంశం ప్రస్తావనకు వచ్చిన సమయంలో ప్రతిపక్ష నేత కేసీఆర్ సభలో లేరు అని పేర్కొన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ఈ రోజు న్యాయం, ధర్మం గెలిచిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం తరపున అఫిడవిట్ ఇప్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, మందుల సామేలు, వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం సభలో ఈ అంశంపై మాట్లాడడానికి విపక్ష సభ్యులకు స్పీకర్ ప్రసాద్‌కుమార్ అనుమతించారు. కాగా అంతకుముందు సుప్రీం తీర్పు అనంతరం మంత్రి దామోదర, ఎమ్మెల్యే కడియం, ఇతర ఎమ్మెల్యేలు సీఎం చాంబర్‌లో రేవంత్‌ను కలిసి డప్పు దరువులతో కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు మిఠాయిలు తినిపించారు.

**వర్గీకరణ తీర్మానం కాపీని కేసీఆరే మోదీకి ఇచ్చారు: హరీశ్**

సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, ఇది చాలా హర్షణీయమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే 2014 నవంబరు 29న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా శాసన సభలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపించామని చెప్పారు. తీర్మానం కాపీని కేసీఆరే స్వయంగా మోదీకి ఇచ్చారన్నారు. వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినందున వెంటనే కార్యాచరణను చేపట్టి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 70 ఏళ్లుగా సాగుతున్న వర్గీకరణ పోరాటానికి ప్రధాని మోదీ మద్దతిచ్చారని బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇది చరిత్రాత్మకమైన తీర్పు అని, చాలా సంతోషంగా ఉందని చెప్పారు. సుప్రీం కోర్టు ధర్మాసనాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు.




## జరీన్ ఓటమి

**జయభేరి, లండన్, ఆగస్టు 1:**

పారిస్ ఒలింపిక్స్‌లో భారత ఆశల్ని మోసుకెళ్తున్న బాక్సర్ నిఖత్ జరీన్ పోరాటం ప్రిక్వార్టర్స్‌లో ముగిసింది. 50 కేజీల విభాగంలో పోటీపడ్డ నిఖత్ జరీన్ చైనాకు చెందిన వూ యూ చేతిలో ఓడిపోయారు. ప్రీ క్వార్టర్స్‌లో నిఖత్ జరీన్ పెద్దాగ పోటీ ఇవ్వలేకపోయారు. 50 తేడాతో నిఖత్ బాక్సింగ్ బౌట్‌ను కోల్పోయింది. పారిస్ ఒలింపిక్స్‌లో అన్‌సీడెడ్‌గా నిఖత్ పోటీలో దిగారు. అయితే 52 కిలోల ఫ్లయ్‌వెయిట్‌లోనూ ప్రపంచ చాంపియన్ అయిన వూ యూ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మెగా గేమ్స్‌లో మెడల్ సాధిస్తుందని అనుకున్నా.. నిఖత్‌కు రెండో రౌండ్‌లోనే బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో ఇంటి ముఖం పట్టాల్సి వచ్చింది. మరో వైపు హాకీలో ఇండియా జట్టు బెల్జియం చేతిలో ఓడిపోయింది. గత ఒలింపిక్స్‌లో బెల్జియం స్వర్ణం సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్ అయిన బెల్జియంపై భారత్ టీం మెరుగైన ఆటతీరు చూపించింది. కానీ చివరిలో తడబడింది. 21 తేడాతో బెల్జియం గెలిచింది. ఆరంభంలో ఇండియానే ఆధిక్యంలో ఉన్నా.. ట్ బెల్జియం అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించింది. భారత్ తరపున అభిషేక్ ఒక్కడే గోల్ చేశాడు. ఓ ఆటగాడికి ఎల్లో కార్డు చూపించడంతో.. ఒక ఆటగాడు లేకుండానే చివరిలో ఇండియా ఆడాల్సి వచ్చింది.ఈ ఒలింపిక్స్‌లో భారత్ తరపున బాక్సింగ్‌లో లోవ్లీనా, నిశాంత్ పోరాటమే మిగిలి ఉంది. క్వార్టర్స్ ఫైనల్స్‌కు చేరిన వీరిద్దరి మ్యాచ్‌లు ఆగష్టు 4న ఉన్నాయి. మరో వైపు టేబుల్ టెన్నిస్ వ్యక్తిగత విభాగంలో రౌండ్16కు అర్హత సాధించిన తొలి భారత ప్లేయర్లుగా మనికా, శ్రీజ కూడా పరాజయం పాలయ్యారు. జపాన్ క్రీడాకారిణి, వరల్డ్ నంబర్ 8 మియు హిరానో చేతిలో మనికా బత్రా 611, 911, 1412, 811, 611 తేడాతో ఓటమిపాలైంది. మరో ప్రిక్వార్టర్స్‌లో ఆకుల శ్రీజ చైనా ప్లేయర్, వరల్డ్ నంబర్ వన్ షున్ ఇంగ్షా చేతిలో 40తో 1210, 1210, 118, 113 సెట్ల తేడాతో పరాజయాన్ని చవిచూసింది. భారత్ ఖాతాలో గురువారం మరో పతకం చేరింది. పురుషుల 50మీ రైఫిల్ 3 పొజిషన్స్ విభాగంలో స్వప్నిల్ కుశాలె కాంస్యం సాధించాడు. ఈ క్రమంలో స్వప్నల్ చరిత్ర సృష్టించాడు. ఈ విభాగంలో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారుడిగా చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకూ భారత్‌కు మూడు కాంస్య పతకాలు లభిస్తూ.. మూడూ షూటింగ్‌లోనే వచ్చాయి.

# మహిళా లోకానికి సీఎం క్షమాపణ చెప్పాలి

- మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం సిగ్గుచేటు
- మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు

**జయభేరి, దేవరకొండ :**
నిండు శాసనసభలో తెలంగాణ ఆడబిడ్డలను అవమానించే విధంగా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని,ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ క్షమాపణ చెప్పలని డిండి మాజీ ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు డిమాండ్ చేశారు. మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,





మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు పట్టణంలోని ఐబీ నుంచి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్ స్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం ఉందని ,ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రజల మన్ననలు అందుకుంటూ కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజలకు సేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళ సభ్యులపైన, అహంకారంతో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరికీ మనసులను నొప్పించాయని,జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఒక్క మహిళకు, ఆడబిడ్డకు ఈ వ్యాఖ్యలు అవమానకరమని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి,భారతమ్మ, మహిళలు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నం ముక్క స్వామి

**జయభేరి, జనగామ, ఆగస్టు 01 :**
జనగామ జిల్లా కేంద్రం లో ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముక్క స్వామి ఎస్సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పాల్గొని ప్రసంగించారు సుప్రీం కోర్టు ఈ రోజు ఇచ్చిన వర్గీకరణ ఎస్సీల 30 సంవత్సరాల ఎనలేని పోరాటాల ఫలితమే నేటి వర్గీకరణ తీర్పుకు నిదర్శనమని అన్నారు. కానీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాదిగలు మరియు మాలలు ఇతర ఉపకులలు విదేశీ క్రైస్తవ మతం స్వీకరించి కూడ ఎస్సీ అని చెప్పుకుంటూ ప్రభుత్వ పాలలని నిజమైన ఎస్సీ సామాజిక వర్గానికి చెందకుండా చేస్తున్నా నకిలీ ఎస్సీలను గుర్తించి ఎస్సీ వర్గీకరణ పాలలు కొల్లగొట్టకుండ కన్వర్టెడ్ క్రైస్తవులను గుర్తించి మాదిగ. మాల ఇతర ఉపకులల వారి ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని అప్పటి వరకు వర్గీకరణ అమలిపరిచరదని కోరుచున్నాము రానున్న రోజులలో దశలవారీగా ఉద్యమాలు చేపడుతం ... క్రీ "కర్నె శ్రీశైలం ఆశయాలను కొనసాగిస్తాం. అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు వివిధ మండల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెప్మా పథకాల అమలుపై సమీక్ష సమావేశం



**జయభేరి, దేవరకొండ :**
మెప్మా పథకాల అమలవుతున్న తీరు, లబ్ధిపొందిన మహిళల అభివృద్ధి, పథకాల అమలును వేగవంతం చేయలని నల్గొండ మెప్మా పీడీ కరుణాకర్ అన్నారు.పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం బ్యాంకర్స్ సమావేశం మరియు మహిళా శక్తి మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్గొండ మెప్మా పీడీ కరుణాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు రికవరీ సంబంధిత విషయాలపై సమగ్ర చర్చ నిర్వహించచారు. వీధి వ్యాపార ఋణం, మహిళా సంఘాల ఋణం పై అవగాహనా కల్పించారు. ఇట్టి సమావేశంలో మెప్మా పీడీ నల్గొండ కరుణాకర్, మున్సిపాల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది , మెప్మా టీఎంసీ జగమంతు, మెప్మా సిబ్బంది జహంగీర్, ఆర్ పి లు, సంఘాల ఓబీ మెంబెర్స్ మరియు మహిళా శక్తికి దరఖాసు పెట్టుకున్నా మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం

**జయభేరి, జనగామ, ఆగస్టు 01 :**
జనగామ లో పత్రిక విలేకరులతో మానవ హక్కుల సంఘం నాయకులు యాసారపు కరుణాకర్ మరియు బిజేపి నాయకులు ముక్క స్వామి వేరువేరుగా మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ బెంచ్ ఈ రోజు చారిత్రాత్మకమైన తీర్పును వెలువరించిందని దీనితో మాదిగలు గత 30 సంవత్సరాల నుండి చేస్తున్న పోరాటం ఫలించింది అని అన్నారు. మాదిగలకు విద్య ఉద్యోగాలలో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన గౌరవనీయులు మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించి గత 30 సంవత్సరాల నుండి చేసిన అలుపెరుగని పోరాటం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మాదిగ ప్రజలు చేసిన త్యాగాలకు ఈ రోజు తో నిరీక్షణ ఫలించింది అని అన్నారు. వర్గీకరణకు సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు,నాయకులకు ప్రజా సంఘాలకు, కుల సంఘాలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# పచ్చదనం మాటున ప్రమాదం

- చర్మ, శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం
- పర్యావరణ సమతుల్యతకు విఘాతంగా కోనో కార్పస్ మొక్కలు

**జయభేరి, మేడ్చల్ :**
పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలని పెద్దలు చెప్పారు.. అందుకే ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడుతుంటాయి. పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. అయితే అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని చెప్పలేం. వాటి వల్ల మానవాళితో పాటు పర్యావరణానికి కూడా ముప్పు వాటిల్లుతోంది. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనో కార్పస్ ఒకటి. ఈ మొక్కలను రోడ్ల పక్కన, డివైడర్లలో విరివిగా నాటుతున్నారు. పచ్చదనం, అందం కోసం ఈ మొక్కలను విరివిగా పెంచుతారు. అందాన్ని దృష్టిలో పెట్టుకుంటే వీటి వల్ల జరిగే నష్టం ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. ఈ చెట్లను దుబాయ్ చెట్లు అని కూడా అంటారు. అమెరికా ఖండంలోని తీర ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా పెరుగుతున్నాయి. ఇది వేగంగా అభివృద్ధి చెందే లక్షణాన్ని కలిగి ఉంది. అలాగే కోన్ షేప్ లో పచ్చగా అందంగా ఉంటుంది. ప్రత్యేకించి



అరబ్ దేశాల్లో ఇళ్లపై దుమ్ము రాకుండా ఈ చెట్లను పెంచుతున్నారు. వేగంగా పెరుగుతున్న ఈ ఆకర్షణీయమైన మొక్కను నర్సరీమెన్, ఇతర ల్యాండ్‌స్కేప్ కళాకారులు భారతదేశానికి దిగుమతి చేసుకున్నారు. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు ఆకర్షణీయంగా కనిపించేందుకు ఈ మొక్కలను ఎంచుకుంటున్నారు. ఆ తర్వాత రోడ్లు అందంగా ఉండాలనే ఉద్దేశంతో డివైడర్లు, ఫుట్ పాత్ ల పక్కన ఈ చెట్లను నాటారు. అయితే ఈ కోనో కార్పస్ ప్లాంట్ల వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువని చెబుతున్నారు. ఈ చెట్లు పువ్వుల నుంచి పుప్పొడిని పుష్కలంగా ఉత్పత్తి చేస్తాయి. గాలిలోకి చేరిన పుప్పొడిని మనుషులు పీల్చితే శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికే చాలా దేశాలు ఈ మొక్కను నిషేధించాయి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ మొక్కలు నాటడాన్ని నిషేధించింది. తొలుత ఈ మొక్కలను విరివిగా నాటగా, ఈ మొక్కల వల్ల కలిగే నష్టాలను గుర్తించి నాటడం ఆపేశారు.

# సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రక

- ఘటం ముదిగొండ ఎల్లేష్ మాదిగ




**జయభేరి, దేవరకొండ :**
సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మసనం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ న్యాయమైనదని ఎస్సీ ఎస్టీ ఉప కులాలకు విద్యా ఉద్యోగాల్లో అన్యాయం జరుగుతుందని ఎస్సీఏబిసిడి వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రక ఘటం 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ రాస్తారోకోలు ధర్నాలు జైలు అవమానాలు లాటి చార్జ్ ఆటుపోట్లకు ఎదురు నిలిచి వెన్ను చూపక ఉద్యమాన్ని నడిపించి అమరులైన ఎమ్మార్పీఎస్ నాయకులకు ఘన నివాళులు ఈరోజు ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ న్యాయమైందని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షం వ్యక్తం చేస్తున్నాం స్వాగతిస్తున్నాం ముదిగొండ ఎల్లేష్ మాదిగ MRPS TS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు

- కుండ భానుచందర్

**జయభేరి, మేడ్చల్:**
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే అని ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు కుండ భానుచందర్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1994లో ఇదుముడి అనే గ్రామంలో కేవలం 11 మంది యువకులతో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు లక్షలాది మందితో యావత్ భారతదేశం ఎమ్మార్పీఎస్ ఉందని భానుచందర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన నుండి నేటి వరకు అలుపెరుగని పోరాటం చేస్తూ ఎన్నో ఫలితాలను సాధించినటువంటి గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అని, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలు ఎన్నో ధర్నాలు ఎన్నో పోరాటాలు చేస్తూ అనేక రకాల ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని కుండ భానుచందర్ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో సాధించిన ఫలితాల్లో ఆరోగ్యశ్రీ , వృద్ధులకు వితంతువులకు పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేసినటువంటి గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగని అన్నారు. ఆకలికేకల పోరు యాత్ర పేరుతో ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం ఇవ్వాలని ఉద్యమించడం




జరిగిందని ఆ ఫలితంగానే నేడు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని కుండ భానుచందర్ గుర్తు చేశారు. తల్లిదండ్రులు లేని పేద పిల్లలందరికీ పెన్షన్ ఇవ్వాలని కూడా మందకృష్ణమాదిగ ఉద్యమించడం జరిగిందని ఆ ఫలితంగా ప్రతి ఒక్క అనాధ పిల్లవాడికి 4000 రూపాయలు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారతదేశంలో ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ముందుగా స్పందించే నాయకుడు మందకృష్ణ మాదిగ అని గతంలో ప్రభుత్వాలు అక్రమ కేసులు ఎన్ని పెట్టిన అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కృష్ణ మాదిగ ఏ పిలుపునిచ్చిన మేమందరము అండగా ఉండి ఎన్నో ఉద్యమాలు రాస్తారోకోలు చేశామని తెలిపారు. గురువారం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం చాలా సంతోషమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సమన్వయంతో మండల అభివృద్ధికి పాటు పడాలి



**జయభేరి, ముదినేపల్లి :**
ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు(MPP) రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో చర్చించారు. విద్య, వైద్యం, విద్యుత్, తదితర అంశాలపై అధికారులు తప్పకుండా దృష్టి సాదించాలి అని అన్నారు. అలాగే మండలం లోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. ప్రభుత్వ అధికారులు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి సాధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలని ప్రజలను వ్యాధులకు దూరంగా ఉంచాలని సూచించారు.. అలాగే అభివృద్ధిలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో అపరిశుభ్రంగా ఉంటున్న గదులను.. ఎంపీపీ చొరవతో.. గదులను డెవలప్మెంట్ చేయారు. గతంలో మీటింగ్ హాలు ,మండల పరిషత్ పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రంగా ఉండేవని అధికారులు కానీ ప్రజాప్రతినిధులు ఇబ్బంది పడేవారని అన్నారు.. ఈ కార్యక్రమం లో ముదినేపల్లి జడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశరమ్మ, MPDO N.M గంగాధర్ రావు, వైస్ఎంపీపీ, చొపర్ల సునీత, రాచురి రాధ, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పత్రికా విలేకరులు పాల్గొన్నారు.





## కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్

జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ద్వారక నగర్ కల్వర్టు పనులకు నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.16 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తే ఈ ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కార్పొరేషన్ కమీషన్ రామలింగం, డీఈ చిరంజీవి, కార్పొరేటర్లు కాటపల్లి లత రాంచంద్రారెడ్డి, సీస వెంకటేష్ గౌడ్, కాంటెస్టడ్ కార్పొరేటర్ పొన్నం తరుణ్ గౌడ్, మాజీ ఎంపీటీసి శారద కిషన్ చారీ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫక్కిర్ హరినాథ్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జి సమత యాదవ్, నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

## అలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీ తుషార్ దూడి



జయభేరి, బాపట్ల :

బాపట్ల జిల్లాలో ప్రజలు సైబర్ కేటుగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పడాలని బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి తెలిపారు. సైబర్ కేటుగాళ్ల భారిన పడకుండా మనల్ని కాపాడే ఒకే ఒక్క ఆయుధం స్ట్రాంగ్ పాస్ వర్డ్ అని పాస్వర్డ్ పట్ల ప్రజలు ఎవరూ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. ప్రధానంగా ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు నివాస యజమానులు చాలా జాగ్రత్తలు పాటించాలని ఇంటికి తాళం వేశామా లేదా అనేది రెండుసార్లు పరిశీలించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆన్లైన్ లావాదేవీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడంతో పాటు వివిధ బ్యాంకుల నుండి ఫోన్లు చేసి ఆధార్ నెంబర్లు, ఓటీపీలు అడిగితే అటువంటి వారికి సమాచారం చెప్పవద్దన్నారు. ఎవరైనా బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని సమాచారం చెప్పాలని అడిగితే నేరుగా బ్యాంక్ అధికారులు సంప్రదించి వివరాలు బ్యాంక్ అధికారులకు మాత్రమే అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచనలు చేశారు.

---

## అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ

- నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



జయభేరి, ఉప్పల్ :

రామ్ రెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. నాచారం డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో కూడిన భూగర్భ డ్రైనేజీ పనులకు స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు ,రామ్ రెడ్డి నగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

---



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు నిన్న జరిగిన శాసనసభ సమావేశంలో మహిళ శాసనసభ్యులు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ జరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో దహనం చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమకారులు, మహిళా, కార్మిక, యువజన విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జయభేరి, ఉప్పల్

---

# యావత్తు మహిళ లోకం సిగ్గుపడేలా వ్యవహరించిన ముఖ్యమంత్రి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి బేషర్తుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : కార్పొరేటర్ బన్నాల

జయభేరి, ఉప్పల్ :



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కేటీఆర్ గారి మరియు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని పిస్తా హౌస్ చౌరస్తా లో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉప్పల్ నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివ యాత్ర చేసి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం కార్పొరేటర్లు బన్నాల గీత, జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. నిన్న జరిగిన శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గురువారం ఉప్పల్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అందరితో కలిసి రేవంత్ రెడ్డి శివయాత్ర చేసి అనంతరం దిష్టిబొమ్మ దహనం ఇవ్వడం జరిగింది, రేవంత్ రెడ్డి 1 కోటి 70 లక్షల మంది మహిళ ఓటర్ల ఓట్లు వేయించుకొని మహిళలకు అబద్ధపు పూరిత వాగ్దానాలు చేసి ఎన్నికల అనంతరం మహాలక్ష్మి ద్వారా Rs 2500 ప్రతి మహిళకు ఇస్తానన, కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని మహిళలను మోసం చేసిందే కాక తెలంగాణ రాష్ట్రానికి రెండు సార్లు మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసి అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండ్లో అడుక్కుతినాల్సి వస్తుందని యావత్ మహిళా లోకం సిగ్గుపడే విధంగా మాట్లాడిన రేవంత్ రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి, సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రికి క్షమాపణ చెప్పాలని లేనియెడల అసెంబ్లీ ని కూడా ముట్టడించడానికి కూడా వెనకాడమని, యావత్ మహిళల ఆవేశానికి గురి కావద్దని హెచ్చరించారు. యాత్ర నారియస్తు పూజ్యంతే రామయంతి తత్ర దేవత... ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని. ఎన్నో మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ఈ శ్లోకం ద్వారా జ్ఞానోదయం కలగాలని మహిళల పట్ల ఇకనైనా గౌరవంగా ఉండే విధంగా ఆ భగవంతుడు ముఖ్యమంత్రి గారికి సద్బుద్ధి ప్రసాదించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున మహిళ నాయకురాలు నియోజకవర్గ వివిధ డివిజన్ల మహిళా అధ్యక్ష కార్యదర్శులు, కార్మిక, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



---

# ఏపిలో తొలిసారి బీసీకి హైకోర్టు పీపీ పదవి

జయభేరి, అమరావతి:

రాష్ట్ర చరిత్రలో మొదటి సారిగా బీసీ సామాజికవర్గానికి చెందిన న్యాయవాది రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ)గా నియమితులయ్యారు. న్యాయవాది మెండ లక్ష్మీనారాయణను పీపీగా నియమిస్తూ న్యాయశాఖ ఇన్‌ఛార్జి కార్యదర్శి సునీత బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున హైకోర్టులో ప్రాసిక్యూషన్లు, క్రిమినల్ కేసుల అప్పీళ్ల విచారణ, తదితర కేసుల్లో పీపీ హోదాలో లక్ష్మీనారాయణ వాదనలు వినిపిస్తారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి చూసినా బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని ఈ పదవిలో నియమించడం ఇదే తొలిసారి. గతంలోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అత్యున్నతస్థాయి పోస్టుల భర్తీలో ఎంతో ప్రాధాన్యం ఇచ్చిన తెదేపా ప్రభుత్వం.. ఈసారీ అదే సంప్రదాయాన్ని కొనసాగించింది. పోలినాటి వెలమ (బీసీ) సామాజికవర్గానికి చెందిన లక్ష్మీనారాయణను కీలకమైన పోస్టులో నియమించడమే అందుకు నిదర్శనం.

**వ్యవసాయం కుటుంబం నుంచి**

లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం చిన్నతుంగం పంచాయతీ పరిధిలోని కృష్ణచంద్రాపురం. తల్లిదండ్రులు తవిటమ్మ, కృష్ణమ్మ. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన లక్ష్మీనారాయణ టెక్కలిలో డిగ్రీ, విజయనగరం లో బీఈడీ, ఆంధ్ర వర్సిటీలో ఎల్ఎల్‌బీ, నాగార్జున వర్సిటీలో ఎమ్మెస్సీ, ఉస్మానియాలో ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. 2009లో న్యాయవాదిగా బార్ కౌన్సిల్‌లో



పేరు నమోదు చేసుకున్నారు. 201419 మధ్య ప్రత్యేక సహాయ పీపీగా పనిచేశారు. మరో 14 మంది ఏజీపీల నియామకం. హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదనలు వినిపించేందుకు తాజాగా మరో 14 మంది న్యాయవాదులను సహాయ ప్రభుత్వ న్యాయవాదులు (ఏజీపీ)గా నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జులై 3న 14 మందిని నియమించిన విషయం తెలిసిందే. మొత్తం 28 ఏజీపీలలో 17 (61%)మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వారు కావడం విశేషం. ఏజీపీలుగా తాజాగా నియమితులైన వారిలో మొర్తా శ్రీనుబాబు, సీహెచ్.శాంసన్, సంధ్యదీప్తి, మేకల అనూష, షహీన ఖాతూన్, ఆర్.సూర్యనారాయణ, కొరిబిల్లి సందీప్, తుంగల రఘుప్రసాద్, ఆర్ఎస్ మణిధర్ పింగళి, జె.కృష్ణప్రణీత్, అరువ రఘురాం, శ్రీనివాస్ పాతూరి, అప్పసాని వినీత్, కాటా సాంబశివరావు ఉన్నారు. ఏజీపీలకు నెలకు రూ.44 వేల గౌరవ వేతనం చెల్లిస్తారు. వీరు ఏజీ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తారు. బాధ్యతలు చేపట్టిన దగ్గరి నుంచి మూడేళ్లు పోస్టులో కొనసాగుతారు.

---



## ఘనంగా బోనాల పండుగ ఏర్పాట్లు

జయభేరి, ఘట్కేసర్ :

పోచారం మున్సిపల్ పరిధిలో యామ్నం పెట్, అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప, నరపల్లీ, పోచారంలో బోనాల పండుగ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. గురువారం నాడు పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో బోనాల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ.. 04 ఆదివారం నాడు బోనాల పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని అందు లో భాగంగా సిసి ప్యాచులు, విధి ద్వీపాలను వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమీషనర్ పశ్య వేమన రెడ్డి, నాయకులు నల్ల వెల్లిశేఖర్ ముదిరాజ్, రంసింగ్ నాయక్, కిషన్ నాయక్ జితేందర్ నాయక్, అల్వాల వెంకటేష్, సదానందం శ్రీనివాసు గోవింద్ నాయక్, నాయక్, ప్రశాంత్ నాయక్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# మహిళలంటే.. కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు


- మేయర్ జక్క వెంకట్ రెడ్డి

జయభేరి, మేడిపల్లి :

ఆడబిడ్డలపై రేవంత్ వ్యాఖ్యలకు ఖండిస్తూ పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందని కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ముకుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం వ్యాఖ్యలు కేవలం ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల గురించి కాదని, తెలంగాణ మహిళలందర్నీ ఆయన అవమానించారని, మహిళలంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిన్నచూపు ఇప్పుడు అందరికీ అర్థమైందని తెలంగాణలోని మహిళలందరికీ రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూధన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, యాసారం శ్రీనివాస్, జగన్ రెడ్డి, జోగి రెడ్డి, కిరణ్, కైసర్, మల్లం వెంకటేష్ గౌడ్, శ్యామల నర్సింహా, శంకర్ రావు, కళ్యాణి, ఇందిరా, మల్లిక, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.





---


## అక్రమ కట్టడాలు? యదేచ్ఛగా.. అక్రమ నిర్మాణాలు..

- అనుమతులు బే ఖాతార్..?
- ప్రమాణాలు పాటించని.. భూ.. యాజమాన్యం?..
- నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం?
- అక్రమాలకు అడ్డగా మారిన కలిదిండి మండలం



జయభేరి, కైకలూరు :

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలో పలుచోట్ల అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలిసినాయి. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిబంధన పాటించకుండా ఇష్టారాజ్యంగా కనీసం పార్కింగ్ లార్డ్స్.. ప్రమాణాలు పాటించకుండా అక్రమ ఘట్టాలు సాగిస్తున్నారు. దీనిపై పంచాయతీ ఈవో వివరణ కోరగా నోటీస్ లు ఇచ్చాం.. అని సమాధానం ఇచ్చారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికార యంత్రాంగం పూర్తి దర్యాప్తు చేసి అక్రమార్కులు చెక్కుపెట్టి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిపై చర్యలు చేపట్టాలని ప్రజల ముక్తకంఠంతో కోరుతున్నారు.




# బిగ్ బాస్ హౌస్‌లోకి విష్ణు ప్రియ, రీతూ చౌదరి..?

బుల్లితెర ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తు వస్తున్న రియాల్టీ షో బిగ్ బాస్ సందడి మళ్లీ షురూ కానుంది. ఇప్పటికే ఏడు సీజన్లను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్న ఈ సెలబ్రిటీ గేమ్ షో తర్వాతి సీజన్ ను ప్రారంభించేందుకు స్టార్ మా రెడీ అవుతోంది. సెప్టెంబర్ మొదటి వారం నుంచి ఈ బిగ్ బాస్ 8 ప్రారంభమయ్యే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అయితే సీజన్ 8 స్టార్ట్ కాకముందే ఈ హౌస్ లోపలికి స్టార్ కాస్ వెళ్ళబోతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం కూడా జరుగుతోంది. అయితే సీజన్ 8 కంటెస్టెంట్స్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సీజన్‌లో యాంకర్ విష్ణుప్రియతో పాటు నటి రీతూ చౌదరి వెళ్లనున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి ఒక ఇంటర్వ్యూలో విష్ణుప్రియ మాట్లాడుతూ.. నేను ఈ మధ్య చాలా లావు అయ్యాను. కనీసం పది కిలోలు అయిన తగ్గాలి అనుకుంటున్నాను. బిగ్ బాస్‌కి వెళితే బరువు తగ్గుతానని నమ్మకం ఉంది. అయితే నేను వెళ్తానా లేదా అనేది ప్రేక్షకుల చేతిలో ఉంది. నాకైతే బిగ్ బాస్‌కు వెళ్లడం ఇష్టం లేదు కానీ అభిమానుల వలన వెళ్తాను అని భయం వేస్తుందంటూ విష్ణుప్రియ చెప్పుకొచ్చింది. ఇక రీతు చౌదరి మాట్లాడుతూ.. నేను విష్ణుప్రియలాగనే చాలా ఎగ్జైటింగ్‌గా ఉన్నాను. కానీ నేను హౌస్‌లోకి వెళతానో లేదో చెప్పలేను. సీజన్ 8 డేట్ వచ్చే వరకు వెయిట్ చేయండి అంటూ రీతు చౌదరి తెలిపింది. ఇక వీరితో పాటు అమృత ప్రణయ్, బంచిక్ బబ్లు, యూట్యూబర్ అనిల్, యాదమ్మ రాజు, ఖయ్యూమ్ అలీ, సోనియా సింగ్ బిగ్ బాస్ సీజన్8 కంటెస్టెంట్స్‌గా ఎంపికైట్లు సమాచారం. అంతే కాకుండా మరికొందరి పేర్లు కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అందులో ముఖ్యంగా సెలబ్రిటీల జాతకాలు చెబుతూ ఫేమస్ అయిన వేణు స్వామి, క్రికెటర్ అర్జున్, అబ్బాస్, నటుడు రోహిత్,ఇలా పలువురు పేర్లు చాలా రోజుల నుంచి వినిపిస్తున్నా దీనిపై ఎలాంటి క్లారిటీ లేదు.



# పల్లెటూరి బుజ్జమ్మగా..

పల్లెటూరి నేపథ్యంలో సాగే కథాంశంతో రూపొందుతోన్న చిత్రం 'పొట్టేల్'. యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల జంటగా నటించారు. సాహిత్ మోత్థూరి దర్శకుడు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేశ్‌కుమార్ సడిగె నిర్మాతలు. నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. గురువారం అనన్య నాగళ్ల పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో పల్లెటూరి అమ్మాయి బుజ్జమ్మగా అనన్య చాలా నేచురల్ లుక్‌లో కనిపిస్తున్నది. ఇందులో నటనకు అవకాశం ఉన్న మంచి పాత్రను అనన్య పోషించిందని మేకర్స్ చెబుతున్నారు. అజయ్ పవర్‌ఫుల్ పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంకశర్మ, తనస్వి చౌదరి, నోయల్‌సీన్, తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్‌చంద్ర.



# శనివారమే ముహూర్తం

నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 29న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. గురువారం రిలీజ్ చేసిన కొత్త పోస్టర్‌లో నాని పవర్‌ప్యాక్డ్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తున్నారు. చేతిలో ఆయుధం ధరించి రగ్‌గ్‌డ్ లుక్‌లో ఉన్న ఈ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచుతున్నది. కొద్ది రోజుల క్రితం విడుదల చేసిన స్పెషల్ గ్లింప్స్‌లో నానిని పోలీస్ అధికారి సూర్యగా పరిచయం చేశారు. కేవలం శనివారాల్లో మాత్రమే తన ప్రత్యర్థులను అంతమొందించే వ్యక్తిగా ఆయన పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. ప్రియాంక అరుళ్‌మోహన్, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్నందిస్తున్నారు.






# లెక్కల మాస్టారు చాణక్యవర్మ

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న కాన్సెప్ట్ ఓరియెంటెడ్ మూవీ '35చిన్న కథ కాదు'. ఈ చిత్రానికి నందకిశోర్ ఈమని దర్శకుడు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మాతలు. ఈ నెల 15న సినిమా పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటివరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ ఆనందం వెలిబుచ్చారు. ఇందులో 'లెక్కల మాస్టారు ఎం.చాణక్యవర్మ'గా విభిన్నమైన పాత్రలో ప్రియదర్శి నటిస్తున్నారు. గురువారం ఆయన పాత్రను పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. లెక్కల మాస్టారుగా ప్రియదర్శి కేరక్టర్ చాలా ఆసక్తిగా ఉంటుందని, ఆయన లుక్, నటన నేచురల్‌గా అనిపిస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో స్కూల్ ఎపిసోడ్స్ ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయని వారు తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: వివేక్ సాగర్, నిర్మాణం: సురేశ్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com